సూర్య
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 28 ఫిబ్రవరి 2024 | పేజీలు 10

# అబద్ధాల మాంత్రికుడు జగన్ రెడ్డి


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న గాజుల ఖాదర్ భాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం సభలో జగన్ రెడ్డి ప్రస ంగం మాయాల మాంత్రికుడి ప్రసంగం అని ప్రజల నోటి మాట అని గాజుల ఖాదర్ బాషా పేర్కొ న్నా రు.మంగళవారం నాడు.18 వ వార్డులో ఇంటింటికి తె లుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ మైనా ర్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ మరియు పట్టణ అధ్యక్షులు ఉమర్ ఆధ్వర్యం లో కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వ హించారు.

మిగతా 3లో

ఎన్నికల విధులకు

## జిల్లాకు వస్తున్న కేంద్ర సాయుధ బలగాలు!

-సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ బలగాలు మోహరింపు
-వసతి సముదాయాలు ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులు
-వసతి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మలిక గర్గ్

వివరాలు 2 లో


అధికారులకు సూచనలుఇస్తున్న ఎస్పీ మలికా గర్గ్

ఎన్టీఆర్, చిరంజీవి గెలిచిన తిరుపతిలో

# వైసీపీ-టీడీపీ హోరాహోరీ ?




**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

ఏపీలో తిరుపతి లోక్ సభ సీటు పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజక వర్గాల్లో జనరల్ సీటు అయిన తిరుపతి కూడా ఒకటి. తిరుపతి అర్బన్, రూరల్ మండలాలతో ఇది ఏర్పడింది.ఇందులో 2.7 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. గతంలో ఎన్టీఆర్, చిరంజీవి వంటి సినీ ప్రముఖులు పోటీ చేసి గెలిచిన అసెంబ్లీ సీటు ఇది. అయితే జనాభా పరంగా బలిజలు ఎక్కువగా ఉన్నా.. కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల మధ్య పోరు నడిచే నియోజకవర్గం ఇది.టీడీపీ ఆవిర్భావానికి ముందు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఆరు ఎన్నికలు జరిగాయి. ఇందులో 1967లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఈశ్వర్ రెడ్డి గెలిస్తే మిగిలిన ఐదుసార్లు కాంగ్రెస్ పార్టీనే గెలుపు వరించింది. 1978లో ఇక్కడి నుంచి గెలిచిన ఈశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గా కూడా పనిచేశారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత రెండు ఉపఎన్నికలు సహా మొత్తం 11 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఓ ఉపఎన్నిక సహా ఐదుసార్లు (1983 , 1994 , 1999 , 2014 , 2015 ఉప ఎన్నిక ) టీడీపీ గెలిచింది.

మిగతా 2లో

మా అన్నయ్య మోహిత్ ను ఆదరించి

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యండి: చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

వివరాలు 3 లో


ప్రచారం నిర్వహిస్తున్న ధ్యానేష్ రెడ్డి


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి

## నకిలీ హాల్ టికెట్ సృష్టికర్త అరెస్ట్

చిత్తూరు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి వెల్లడి

**చిత్తూరు మేజర్ న్యూస్ ప్రతినిధి–**:నకిలీ హాల్ టికెట్ ను తయారుచేసి వరుసకు అన్న అయ్యే వ్యక్తిని మోసగించిన కేసులు ఇమ్మానుయేలను అరెస్టు చేసినట్లు నగర డిఎస్పి రాజగోపాల్ రెడ్డి టౌన్ సిఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్ టూ ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షలను కమిషనర్ వారు ఈనెల 25వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరి గిందన్నారు

మిగతా 2లో

# అధికార దందా... ఆక్రమణల పంథా



చోటా నాయకులు భూ కబ్జాలకు సిద్ధం

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరు వైకాపా నేతల బరి తెగింపు

**రేణిగుంట, మేజర్‌న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు సమీపిస్తుండడంతో స్థానికంగా ఉండే కొంతమంది అధికార వైకాపా నేతలు యథేచ్ఛగా భూకబ్జాలకు పాల్పడుతున్నారు. కుంట, గుట్ట, కాలువ అనే తేడా లేకుండా ఆక్రమించేస్తున్నారు. తిరుపతి రేణిగుంట ప్రధాన మార్గ సమీపాన ఉన్న సర్వే నంబర్ 831 సుమరు 14 ఎకరాలు వాగు పోరంబోకు స్థలంలో సుమారు రూ. 18 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించేందుకు రేణిగుంట పట్టణానికి చెందిన ఇరు వైకపా చోటా నాయకులు భారీ ప్రణాళిక రూపొందించారు.

మిగతా 3లో

## మహిళపై వైసిపి భూ కబ్జాదారుల దాడి!

వైసీపీ నేతలు చేస్తున్న ?భూకబ్జాలను అరికడతాం...

ఊకా విజయ్ కుమార్, కిరణ్ రాయల్..

వివరాలు 2 లో


బాధితులను పరామర్శిస్తున్న విజయ్‌కుమార్, కిరణ్‌రాయల్

మొదటిపేజీతరువాయి....

## అధికార దందా... ఆక్రమణల పంథా

ఈ ప్రాంతంలో పక్కన నీరు పారే వాగు ఉన్న నేపథ్యంలో దానికి అడ్డుకట్టుగా జెసిబి తో అడ్డుకట్టు వేయించి నీరు పారకుండా ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ భూ అక్రమనకు సంబంధించి స్థానిక ప్రజలు సంబంధిత రెవెన్యూ అధికారికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ అధికారి పనులు నిలిపించారు.. అనంతరం ఆ అధికారి తన విధుల్లో భాగంగా కార్యాలయానికి వెళ్లడంతో వీరి పని యధా రాజా సదా ప్రజా నది రీతిలో సాగిస్తున్నారు. ఈ ఇరు నాయకులు తమకు అను కూలమైన వారి వద్ద ఆధార్ కార్డులు, పాస్పోర్టు ఫొటోలు తీసుకొని రేణిగుంట పట్టణ సమీపంలో ఉన్న పాత తనిఖీ కేంద్రం వద్ద ఉన్న నాయకుడు కార్యాలయం వద్దకు పిలిపించుకొని మతాల వారీగా వారు నమ్మి ఆధ్యాత్మిక గ్రంధాలపై ప్రమాణాలు చేయించుకుంటూ మీకు కావాలంటే ఎన్నికల సమయంలో మరో పార్టీకి మారకూడదు అంటూ చెప్పి సత్య ప్రమాణాలు చెయుస్తున్నరూ అని పలువురు నాయకులు లబ్ధిదారులు వారి సన్నితులతో చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ భూకబ్జా ఎవరికోసం అంటే..: ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మండల స్థాయి, గ్రామపంచాయతీ స్థాయి, వార్డు సభ్యులు స్థాయిలో ఉన్న వైకాపా నాయకులకు 40% 60% శాతం చొప్పున పంచిపెట్టేందుకు ఈ బృహత్తర కార్యక్రమానికి తెర తీశారు. ఎందుకంటే రాబోయే ఎన్నికల్లో నేపథ్యంలో కింది స్థాయి నాయకులు పార్టీలు మారకుండా ఉండేందుకు చేపడుతున్నామని ఆ ఇరు నాయకులు పనులు దర్జాగా చక్కబెడుతున్నారు.

**అర్ధరాత్రుల్లు చకచకా..:** గతంలో ఇక్కడ అర్ధరాత్రుల్లు జేసీబీతో పనులు చేయించారు. మూడుసార్లు రెవెన్యూ అధికారులు అడ్డుపడ్డారు. అనంతరం స్తలన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు భూ అక్రమంగా తొలగించడంతో మల్ల అదును చూసి తమ పనికి పదును పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం ...: వైకాపాలో ఈ ఇరు నేతలేనా బుజించేది ఇందుకు తామేమి తక్కువా? అన్నట్లుగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఈ దందాలకు పూర్తి స్తాయిలో తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

**తహాశీల్దార్ వివరణ...:** ఈ భూకబ్జా ఘటనకు సంబంధించి రేణిగుంట మండల రెవెన్యూ అధికారి నాగేశ్వరావును చరవాణిలో వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందించలేదు. ఇకనైనా రెవెన్యూ అధికారులు త్వరితగతిన స్పందించి భూపకాసురులు చేస్తున్న భూకబ్జాకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎన్టీఆర్, చిరంజీవి గెలిచిన సీటు తిరుపతి లో వైసీపీ-టీడీపీ హొరాహొరీ ?

1983 ఎన్నికల్లో ఎన్టీఆర్ ఇక్కడ గెలిచి తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు.తిరుపతి అసెంబ్లీ సీటులో కాంగ్రెస్ మూడుసార్లు (1985, 1989, 2004 )గెలిచింది. 2009లో పీఆర్పీ అధినేత చిరంజీవి తొలిసారి ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా గెలిచారు. చిరంజీవి రాజ్యసభ ఎంపీగా వెళ్లడంతో 2012లో వచ్చిన ఉపఎన్నికల్లో వైసీపీ తొలిసారి గెలిచింది. 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంకటరమణ ఆకస్మిక మృతితో జరిగిన ఉపఎన్నికల్లో ఆయన భార్య సుగుణమ్మ గెలిచారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి భూమన కరుణాకర్ రెడ్డి గెలిచారు.కులాలవారీగా చూస్తే 8 సార్లు రెడ్లు , 7 సార్లు బలిజలు , ఒకసారి కమ్మ అభ్యర్థి తిరుపతి అసెంబ్లీ సీటులో గెలిచారు. 1983లో గెలిచిన ఎన్టీఆర్ ని కమ్మగా , 2009లో గెలిచిన చిరంజీవిని కాపు అభ్యర్థులుగా చెప్పలేం. తాజాగా మారిన పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో టీడీపీకి గెలుపు అవకాశం ఉన్న నియోజకవర్గంగా తిరుపతి కనిపిస్తోంది. టీడీపీ-జనసేన కూటమికి కమ్మ, బలిజ ఓట్లు పడే అవకాశం ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. దీంతో వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న భూమన అభినయ్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, మేజర్న్యూస్:మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



# అబద్ధాల మాంత్రికుడు జగన్ రెడ్డి

### కుప్పం అభివృద్ధి మొత్తం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే..!

### కుప్పాన్ని దేశంలోనూ మరియు అంతర్జాతీయంగా పేరు తెచ్చింది చంద్రబాబు నాయుడే

### కుప్పం నియోజకవర్గ పరిశీలకులు..గాజుల ఖాదర్ బాషా

**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం సభలో జగన్ రెడ్డి ప్రసంగం మాయాల మాంత్రికుడి ప్రసంగం అని ప్రజల నోటి మాట అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.మంగళవారం నాడు.18 వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ మరియు పట్టణ అధ్యక్షులు ఉమర్ ఆధ్వర్యం లో కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగాగాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ..హంద్రీనీవా సృష్టికర్త నందమూరి తారక రామారావు అన్న విషయం అందరికీ తెలుసని రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి టిడిపి ఐదేళ్ల పాలనలో 12,500 కోట్లు ఖర్చు చేయగా జగన్ పాలనలో ఇప్పటికి ఖర్చు చేసింది కేవలం 2000 కోట్లు మాత్రమే అని తెలిపారు కుప్పం బ్రాంచ్ కాలువ నిర్మాణానికి టిడిపి 400 కోట్లు ఖర్చు చేసి80 శాతం పనులు పూర్తి చేస్తే జగన్ 30 కోట్లు ఖర్చు చేసి కేవలం 10 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని తెలిపారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బినామీగా చేసిన ఆ పనులు నాసిరకంగా ఉన్నందువల్ల కుప్పం కెనాల్ తెగిపోయింది అని చెప్పారు ఎన్నికల ప్రచారం కోసమే ఈ ప్రారంభోత్సవ నాటకం అన్నారు ప్రాజెక్టులను రిజర్వాయర్లను కట్టకుండా దెబ్బతీసిన జగన్ కుప్పంలో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామని మోసకారి హామీలు ఇచ్చారన్నారు ఇప్పుడు కుప్పంలో రిజర్వాయర్లు కడతామని చెప్పిన జగన్ ఐదేళ్లు ఎందుకు చేయలేదని సూటిగా ప్రశ్నించారు ఇది ఎన్నికల స్టంట్ కాదా ?.పులివెందులలో నీళ్లు ఇవ్వలేక పంటలను ఎండబెట్టిన జగన్ రెడ్డి కుప్పంలో నీళ్లు అంటూ సినిమా షో చేస్తున్నారని తెలిపారు సొంత జిల్లాలో ఇసుక మాఫియాకూ అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు వరదల్లో కొట్టుకుపోయాయని పింఛ ప్రాజెక్టు దెబ్బతిన్నదని హంద్రీనీవాకు మరో జీవనాడి అయినా మచ్చుమర్రి ఎత్తిపోతల విద్యుత్ చార్జీలు కట్టకుండా పంపులు నడపలేని జగన్ కుప్పంకు నీళ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు రాయలసీమ ప్రాజెక్టులన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే వాటికి అధిక శాతం పనులు పూర్తి చేసింది చంద్రబాబు నాయుడు కుప్పం అంటే తెలియని ప్రపంచానికి చరిత్ర పుటలలో కుప్పం పేరును ఎక్కించి భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇజ్రాయిల్ టెక్నాలజీని ప్రవేశపెట్టి ఆధునిక వ్యవసాయం ద్వారా బిందు సేద్యాన్ని ప్రారంభించి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించి వందలాది మంది రైతులకు ట్రాక్టర్లు ఆధునిక వ్యవసాయ పనిముట్లు ఇప్పించింది చంద్రబాబు నాయుడు కాదా అది మీ కళ్ళకు కనపడలేదా జగన్ రెడ్డి చంద్రబాబు నాయుడు కుప్పానికి ఏమి చేయలేదు అని జగన్ రెడ్డి చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు దీన్నిబట్టి చూస్తే గుడ్డివారు మాత్రమే ఇలాంటి మాటలు అంటారని చెప్పారు 24 గంటలు గడవక ముందే మీరు ప్రారంభించిన హంద్రీనీవా కాలువ చివరకు ఎండిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ షాదీ కమిటీ చైర్మన్ అన్సర్ మైనార్టీ సెల్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఇమ్రాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముజీబ్ ఖాసీం జాలు రఫీ ఫజల్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పోరాడతాం - రాంగోపాల్ రెడ్డి



సంఘీభావం తెలుపుతున్న తెలుగుదేశం నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శాసన సభ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ను గెలిపెంచడమే లక్ష్యంగా సమిష్టి కృషి చేస్తామని ఎమ్మెల్సీ, జోనల్ ఇంచార్జ్ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అధ్వర్యంలో ఆరుగురు అభ్యర్థులు ఎమ్మెల్యే స్థానం కోసం కావాలని అభ్యర్థించింది గత నెల రోజులుగా పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని పోవడం జరిగిందని కానీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గురజాల జగన్ మోహన్ ను చిత్తూరు నియోజక వర్గం శాసన సభ అభ్యర్థిగా ప్రకటించడంతో మిగిలిన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సి ఆర్ రాజన్, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాజూరు బాలాజీ, మాజీ జడ్పీటీసీ చైర్మన్ భర్త చంద్ర ప్రకాష్, మాజీ ఎంపీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త డి కే ఆదికేశవులు కుమార్ తేజస్వినికి తెలుగు దేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ అభ్యర్థుల ఖరారుతో సంబంధం లేకుండా చిత్తూరు నియోజకవర్గంలో తెలుగు దేశం జెండాను ఎగరవేయడం ఖాయమన్నారు. తదనంతరం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్కు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గం లోని ప్రదన నాయకులకు,కార్యకర్తలకు అభివందనం సమర్పించారు. నియోజకవర్గంలోని కార్యకర్తలను నాయకులను కలుపుకుని గెలుపే లక్ష్యంగా పోరాడుతా నని పేర్కొన్నారు.

## పెద్దపంజాణిలో బిజెపి ప్రజాపోరు

**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మంగళవారం పెద్దపంజాణిలో ప్రజాపోరు కార్యక్రమాన్ని పెద్దపంజాణి మండల బిజెపి అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలమనేరు అసెంబ్లీ కన్వీనర్ గౌనివారి విజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందిస్తున్న ఉచిత రేషన్ నే రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ఉచిత బియ్యంగా ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని, బీజేపీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే కేంద్రం అందిస్తున్న బియ్యం ప్రజలకు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అనేక మౌలిక సదుపాయాల గురించి ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీ కి ఆంధ్రలో ఒక్కని, కేంద్రంలో మరొకసారి అధికారం అందిస్తారని, కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పలమనేరు అసెంబ్లీ కోకన్వీనర్ ఉమాపతి, పెద్దపంజాణి మండలంలోని బీజేపీ నాయకులు వెంకటరమణ ఆధ్వర్యంలో బట్టం దొడ్డికి చెందిన వెంకట్రామిరెడ్డి,సుబ్రమణ్య యాదవ్, కొలతూర్ పంచాయతీకి చెందిన మసేన్న, నరసింహులు, చలమంగళంకు చెందిన సహదేవ్, ముత్తుకూరు గ్రామానికి చెందిన కుమార స్వామి తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికోట మండల బిజెపి అధ్యక్షులు సోమశేఖర్ , ప్రజా పోరు కార్యక్రమం ఇన్చార్జిలు నవీన్ కుమార్ రాజు, బంగారు రెడ్డి, నాయకులు, బాలసుబ్రమణ్యం, పాండురంగా చారి, ఆర్ ప్రభాకర్, యల్లా రెడ్డి, పద్మనాభం, చంద్రశేఖర్ ఆచారి, చలపతి, హనుమంతు రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



### మా అన్నయ్య మోహిత్ ను ఆదరించి

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యండి: చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

**రామచంద్రపురం,మేజర్ న్యూస్...** మా అన్నయ్య మోహిత్ రెడ్డిని ఆదరించండి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి కోరారు మంగళవారం మండలంలోని కొత్త కండ్రిగ పంచాయతీ లో క్రిష్ణగిరి బీసీ కాలనీ, రామానాయుడు కండ్రిగ,అనిచెరువు ఆది ఆంధ్ర వాడ, తాటితోపు కండ్రిగ, కుప్పం బాదూరు, గ్రామాల్లో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బామ్మర్ది నల్లందుల సుధాకర్ రెడ్డి,తమ్ముని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి లు పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా ఉంటున్నారని రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా చేయని అభివృద్ధిని చేస్తూ అందరి మన్ననలు పొందారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పాతిమపాలు రఘు నాథ్ రెడ్డి,జెడ్పీటీసీసభ్యులు వ



ల్లేటి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సరసాని చిట్టి బాబు నాయుడు, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచ్ మాదాసు మురగయ్య,ఎంపీటీసీలు మంజుల సిద్ధారెడ్డి, ఎద్దుల రాజేష్, వై ఎస్ ఆర్ సిపి నాయకులు యశ్వంత్ రెడ్డి, శేషాద్రి రెడ్డి, సెంథిల్ కుమార్, మధుసూదన్, నెల్లేపల్లి వెంకటేష్, కుమార్,ముని రాజా, తానికొండ చిట్టి బాబు నాయుడు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

## మూడవ దశ రి సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలి... జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఈ కేవైసీ కార్యక్రమం పూర్తిచేయాలని రీసర్వే పనులను వేగవంతం చేసి లక్ష్యాలను చేదించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు.జాయింట్ కలెక్టర్ మంగళవారం క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, డీటీలు,రీసర్వేడిటిలు, గ్రామ సర్వే యర్లు, సచివాలయ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇల్లు నిర్మించుకున్న వారికే కాకుండా స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మ్యుటేషన్ కార్యక్రమంలో ఏవైనా తప్పులు దొర్లి ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని, ఆర్డీవో స్థాయిలో అనుమతి రావడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి రి వెరిఫికేషన్ చేసి అర్హులకు పటాలు అందించే కా ర్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మరింత వేగంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమం, వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధిగమించాల్సిన పద్ధతులను గురించి వివరించారు. ఫ్రీ హెూల్డ్ రైట్స్ కు సంబంధించి ఇంకా కొన్ని పూర్తి చేయాల్సి ఉందని వీఆర్వో స్థాయిలో పూర్తి అయి ఉంటే తాసిల్దారు స్థాయిలో పూర్తిచేసి ఆర్డిఓ స్థాయిలో అనుమతి పొందాలని అన్నారు.రీ సర్వే మూడవ దశలో ఇంకా కొన్ని పూర్తి చేయాల్సి ఉందని నిర్ణయించిన గడువు లోపల ఈ కార్యక్రమాలను పూర్తి చేయాలని అన్నారు. తాసిల్దార్ లో ఏ ఏ స్థాయిలో పెండింగ్ లో ఉన్నాయో సరిచూసుకొని ఆ సమస్యలను పరిష్కరించుకొని నిర్ణీత కాలవ్యవధి లోపల మూడవ దశ పూర్తి చేయడంతో పాటు స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 1500 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని ఒక వేళ ఎక్కువ ఉన్నట్లయితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తాసిల్దారులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలీయోను విజయవంతం చేయండి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**సోమల,మేజర్ న్యూస్:** మార్చి 3 వ తేదిన జరిగే పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు,అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.12 బూత్ లకు సంబందించి 48 మంది టీం సభ్యులు, ఇద్దరు సూపర్వైజర్లు పాల్గొన్నారు. పిహెచ్సీ పరిధిలో 1002 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు,అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆంజనేయులు, చంద్రమ్మ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### మాజీ రాజ్యసభ సభ్యుడు వేమ రెడ్డి ప్రభాకర్ రెడ్డికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం పత్రిక



వేములకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికనీ మాజీ రాజ్యసభ సభ్యుడు దేవస్థాన విరాళ దాత వేమురెడ్డి ప్రభాకర్ రెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసుల ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి,వేద పండితులు ఆంజనేయ శర్మ, త్రినాధ్ శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులు నంద, సునీల్, తేజ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి పేర్ని నానిని కలిసిన స్థానిక వైకాపా నేతలు

**వరదయ్యపాలెం, మేజర్న్యూస్:**వరదయ్యపాళెం మండల వైసీపీ నేతలు మంగళవారం మాజీ మంత్రి పేర్నినానిని కలిశారు.వైసీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,వైసీపీ జేసిఎస్ కన్వీనర్,వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ కే వెంకటయ్య(చిన్న),చిన్నపాండూరు ఉపసర్పంచ్ దేవళ్ళ మహేంద్రలు విజయవాడలో జరుగుతున్న మేము సిద్ధం-మా బూత్ సిద్ధం శిక్షణా కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈనేపధ్యంలో వారు అక్కడకు విచ్చేసిన మచిలీపట్నం ఎమ్మెల్యే,మాజీ మంత్రి పేర్ని నానితో కలిసి భవిష్యత్ కార్యచరణ అంశాలపై మాట్లాడినట్లు వారు తెలిపారు.పార్టీ అధిష్టానం ఆదేశాలు పాటిస్తూ ముందుకెళ్ళాలని, రానున్న ఎన్నికలలో ఘన విజయం సాధించేలా శ్రేణుల బలోపేతానికి చేయవలసిన కృషి వివరిస్తూ పేర్ని నాని పలు సూచనలు అందించినట్లు తెలిపారు.



మాజీమంత్రి నాని కలిసిన వైకాపా నేతలు

### తిరుపతి లో 'మూడు దారులు'

# పుస్తక పరిచయ కార్యక్రమం విజయవంతం




**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రచించిన "మూడు దారులు" పుస్తక పరిచయ కార్యక్రమంలో వక్తలు ఈ పుస్తకం భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఒకే సారి రాజకీయాల లోను, శాసనసభ లోను అడుగు పెట్టిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి, ఎన్.చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఎంచుకున్న భిన్న మార్గాలను దేవులపల్లి అమర్ రాసిన పుస్తకం అద్దం పడుతుందని వక్తలు ప్రశంసించారు. ప్రతిష్టాత్మక రూప పబ్లికేషన్స్ ప్రైవేటు లిమిటెడ్, న్యూ ఢిల్లీ ఈ పుస్తక ప్రచురణ కర్త.ప్రముఖ వైద్య నిపుణులు, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డితో సన్నిహితంగా వ్యవహరించిన డాక్టర్ ఎస్.బలరామ రాజు వైఎస్సార్ తో తన అనుబంధాన్ని వివరించారు. సభకు అధ్యక్షత




వహించిన సీనియర్ జర్నలిస్టు, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ పి.రామచంద్రా రెడ్డి ముగ్గురు ముఖ్యమంత్రులు - విద్యా, పారిశ్రామిక రంగాల ప్రగతి అన్న అంశంపై ప్రసంగిస్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న పారిశ్రామిక విధానం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఈ కారణంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా మూడవసారి నెంబర్ వన్ స్థానం లో నిలిచిందని గుర్తు చేశారు. 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో గ్రీన్ ఎనర్జీ పరిశ్రమలు రానున్నానీ, భవిష్యత్తు గ్రీన్ ఎనర్జీ రంగానిదే అని



వివరించారు.శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దువ్వూరి జమున మూడు దారులు పుస్తకం లో అంశాలను సవివరంగా విశ్లేషించారు. ఎప్పుడూ నేను, నాది (ఐ, మి) అనుకునే వారిని మానసిక శాస్త్రంలో మానసిక జబ్బుగా పరిగణిస్తామనీ, వ్యక్తిగతంగా తన గురించి మాత్రమే చెప్పుకోవడం ఓ మేనియా అనీ చెప్పుకొచ్చారు. అలాగే మేము, మనము (వియ్, అవర్స్) అనుకునే నేతలు 'ప్రజల మనుషులు' అవుతారనీ, ఈ గుణం స్వయం సిద్ధంగా వచ్చే స్వభావం అని విశ్లేషించారు. రాజశేఖర రెడ్డి, జగన్ స్వభావాలు ఒకటే అని ప్రొఫెసర్ జమున గుర్తు చేస్తూ వ్యక్తి గత అజెండా, వ్యక్తి గత ఇమేజ్ పక్కన పెట్టి ప్రజా సేవనే పరమావధిగా వ్యవహరించే ప్రజా నాయకులు అయ్యారని పేర్కొన్నారు.

జగన్ మోహన్ రెడ్డికి అనుభవం లేదని చేసే విమర్శలకు ప్రొఫెసర్ జమున ధీటైన జవాబు ఇచ్చారు. ఏ పూర్వ పాలనానుభవం లేని అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ తన దేశాన్ని ఎంత చక్కగా పాలించి పేరు తెచ్చుకున్నారో గుర్తు చేసుకోవాలన్నారు. చెప్పింది చేసే నేతకు అనుభవం ప్రామాణికం కాదనీ ఆ కోవలో ముఖ్యమంత్రి జగన్ ఉన్నారనీ తన విజనరీ దృష్టి తో 'ట్రెండ్ సెట్టర్' గా రుజువు చేసుకున్నారని వివరించారు.డాక్టర్ వైఎస్ఆర్ తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న డాక్టర్ బలరామ రాజు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం అని ఎన్నో దృష్టాంతాలు చెప్పారు. ఒక రూపాయి డాక్టర్ గా వైఎస్ పేదలకు అందించిన సేవలు అమూల్య మని పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్టు పి.వి.రవికుమార్ మూడు దారులు పుస్తక పరిచయం చేస్తూ.. సమకాలీన రాజకీయ చరిత్రను అమర్ కళ్లకు కట్టినట్లు వివరించారని చెప్పారు. వైస్ ఎపిసోడ్ లో చంద్రబాబు బృందం ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కున్న వైనం రచయిత అత్యంత ఆసక్తి కరంగా వివరించారని పేర్కొన్నారు.రచయిత అమర్ స్పందిస్తూ.. తాను తెలుగులో మూడు దారులు పుస్తకం, ఇంగ్లీషు లో 'ది డెక్కన్ పవర్ ప్లే' పుస్తకంలో వాస్తవాలను మాత్రమే రాశాననీ, ఎంతో పరిశోధన చేసి, వృత్తి పరంగా తన అనుభవాలను క్రోడీకరించి సమకాలీన రాజకీయ చరిత్రను పాఠకులకు అందించానని వివరించారు.






### సంయుక్త కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్,తిరుపతి మేయర్‌లకు

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



అదనపు కలెక్టర్‌కు ఆహ్వానపత్రికను అందచేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రిక సంయుక్త కలెక్టర్ అదనపు జిల్లా బన్సల్, ఐ.ఎ.యస్. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తీశ్వర స్వామి, దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, వేద పండితులు ఆంజనేయ శర్మ, త్రినాధ్ శర్మ, పరిచారకులు రాఖీ శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులునంద, శ్రీవారి సురేష్, బాల, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు

## గోశాలకు పశు గ్రాసం విరాళం

### అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**

శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలకు పెద్దకనపర్తి గ్రామం వాస్తవ్యులు నాగవరపు వెంకటయ్య కుమారుడు నాగవరపు మాధవరావు గోవులకు ఒక ట్రక్కులను పశు గ్రాసం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంకి విరాళంగా అందించారు. వారికి కుటుంబ సభ్యులుకి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులు ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ నాగవరపు వెంకటయ్య , సిద్దలయ్య పాల్గొన్నారు.



విరాళాన్ని అందచేస్తున్న దృశ్యం

## ఏకమవుతున్న వెనుకబడిన సామాజిక వర్గాలు

**సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక కోసం తర్జనభర్జనలు పడుతున్నాయి. గెలుపు గుర్రాల కోసం వెతుకుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు వెనుకబడిన సామాజిక వర్గాలకు ఎంతమాత్రం అవకాశం కల్పిస్తాయో అన్న ప్రశ్న తలెత్తుతోంది. తమకు తగిన ప్రాధాన్యత కల్పించక పోతే తమ సత్తా ఏమిటో చూపుతామని వెనుకబడిన సామాజిక వర్గాలు అంటున్నాయి.**




# బడుగుల ఆశలు నెరవేరేనా..?

■ తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్

తిరుపతి జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, సర్వేపల్లె శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇందులో సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు నియోజవర్గాలు ఎస్సీలకు రిజర్వుడు స్థానాలు. ఈ స్థానాల్లో వైసీపీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. సత్యవేడుకు నూకతోటి రాజేష్, సూళ్లూరుపేటకు కిలివేటి సంజీవయ్య, గూడూరుకు మేరుగ మురళి పేర్లను వైసీపీ అధిష్టానం ప్రకటించింది. టీడీపీ, జనసేన వారు ఇంతవరకు తమ అభ్యర్థులను ప్రకటించలేదు. సత్యవేడు ఇన్ ఛార్జిగా ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే హేమలత కుమార్తె డాక్టర్ హెలెన్ ఉంటోంది. ఇక్కడ హెలెన్ తో పాటు జేడీ రాజశేఖర్, వైసీపీ తిరుగుబాటు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టికెట్టు ఆశిస్తున్నారు. ఇక సూళ్లూరుపేట నుంచి మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి భర్త పనబాక కృష్ణయ్యతో పాటు నెలవల సుబ్రహ్మణ్యం టికెట్టు ఆశిస్తున్నారు. గూడూరులో పాశిం సునీల్ కు దాదాపు సీటు ఖరారైంది. ఇక తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, సర్వేపల్లె శాసనసభ స్థానాలు జనరల్. ఈ నాలుగు స్థానాల్లో ఎమ్మెల్యే టికెట్టు కోసం ఓసీ కులాల వారు పోటీ పడుతున్నారు. తిరుపతికి సంబంధించి వైసీపీ ఇప్పటికే తమ అభ్యర్థిగా భూమన అభినయ్ రెడ్డిని ప్రకటించింది. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కానీ.. లేదా తన మనుమరాలు కీర్తికి కానీ టీడీపీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇక తిరుపతి టీడీపీ టికెట్ కోసం నరసింహయాదవ్, ఊకా విజయకుమార్, ప్రవాసాంధ్రుడు డాక్టర్ ముక్కు తులసి కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. ఇందులో సుగుణమ్మ, నరసింహ యాదవ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. ఊకా విజయకుమార్, డాక్టర్ ముక్కు తులసి కుమార్ బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు. తిరుపతి శాసనసభ స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేన కూడా ఆశిస్తోంది. జనసేన నుంచి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్ టికెట్ ఆశిస్తున్నారు. టీడీపీ, జనసేన అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతాయో వేచి చూడాలి. ఇక శ్రీకాళహస్తి విషయానికి వస్తే వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి తనకే టికెట్ వస్తుందని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన ఎన్నికల ప్రచారం కూడా మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి జగన్ తో తనకు ఉన్న సాన్నిహిత్యం టికెట్ విషయంలో ఆయనకు కలసి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇక్కడ టీడీపీ విషయానికి వస్తే మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల రీత్యా టీడీపీ అధిష్టానం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వైపే మొగ్గు చూపుతోంది. ఇక్కడే పొత్తులో భాగంగా జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా కూడా టికెట్ ఆశిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనకు హామీ ఇచ్చారని వినుత చెబుతోంది. ఈమె బలిజ సామాజిక వర్గానికి చెందిన మహిళ. ఇక ఇక్కడే బీజేపీ నుంచి కోలా ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు ఎన్నికల బరిలో ఉండాలని భావిస్తున్నారు. వీరు ఇందుకు తగిన ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వినుత ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. వెంకటగిరి విషయానికి వస్తే వైసీపీ నుంచి నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేరు ఖరారైంది. టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ పేరు దాదాపు ఖరారైంది. రామ్ కుమార్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడు కాగా... కురుగుండ్ల రామకృష్ణ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వాడు. ఇక సర్వేపల్లె విషయానికి వస్తే వైసీపీ నుంచి మంత్రి కాకాని గోవర్ధనరెడ్డికి దాదాపు ఖరారైంది. ఈయన పేరును వైసీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సర్వేపల్లెలో టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీ చేయనున్నారు.

### బడుగులకు అవకాశం ఏదీ..?

ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వెనుకబడిన సామాజిక వర్గానికి తిరుపతి జిల్లాలో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. తిరుపతి నుంచి సుగుణమ్మ లేదా కీర్తి లేదా నరసింహ యాదవ్ ఎవరికో ఒకరికి టికెట్ ఇస్తే బీసీలకు అవకాశం కల్పించినట్లు ఉంటుంది. లేదంటే బీసీలకు లేనట్లే. శ్రీకాళహస్తి, వెంకటగిరి, సర్వేపల్లెల్లో వైసీపీ కానీ టీడీపీ కానీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు పరిగణనలోకి తీసుకోవడం లేదు. తిరుపతి జిల్లాలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ చట్ట సభల్లో ప్రవేశించడానికి ప్రధాన రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వక పోవడం బాధాకరమని బీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలు బీసీల పట్ల ఏం నిర్ణయం తీసుకుంటాయో వేచి చూడాలి.



### నరసింహాయదవ్

తిరుపతి అసెంబ్లీ బరి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయాలని పలు సార్లు అధినాయకత్వం పై ఒత్తిడి తెస్తున్నాడు..ఎన్టిఆర్ పార్టీ స్థాపించి నప్పటి నుంచి పార్టీని నమ్ముకుని పసుపు చొక్కా ధరించి అన్ని కార్యక్రమలో పాల్గొంటున్నారు..అయితే దాదాపు 3 దశాబ్దాలుగా ఇక్కడ బలిజ సామాజిక వర్గానికి, రెడ్డి సామాజిక వర్గం నుంచి అన్ని పార్టీలు అభ్యర్థులను పోటీ చేయిస్తున్నాయి..ప్రస్తుతం వై సి పి నుంచి భూమన ఎంఎల్ఏ గా వున్నారు...వచ్చే ఎన్నికల్లో మళ్ళీ అయన తనయుడు అభినయ రెడ్డికి టికెట్ వచ్చింది..దీంతో తిరుపతిలో బిసి లు వున్నా సమన్యాయం పాటించడం లేదు.

### మిద్దెల హరి, ఆర్టిసి వైస్ చైర్మన్



మిద్దెల హరి మొదట కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేశారు...ఆ తర్వాత వై ఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటి పెట్టుకుని వున్నారు. శ్రీకాళహస్తి ఎం ఎల్ ఏ బియ్యపు మధుసూదన్ కు నమ్మిన బంటు...గతం లో ఆప్కో చైర్మన్ గా పనిచేశారు..గత 4 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు...ఆయన పనితీరు గుర్తించి తాజాగా ఆర్ టి సి వైస్ చైర్మన్ పోస్ట్ వరించింది...వచ్చే ఎన్నికల్లో వై సి పి పార్టీ విజయం కోసం కష్ట పది పనిచేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు..



### మస్తాన్ యాదవ్

ఈయన తిరుపతి జిల్లా వెంకటగిరి నుంచి బీసీ బరిలో టికెట్ ఆశిస్తున్నారు..అయితే ఆయనకు కాదని రెడ్డి సామాజిక వర్గం లో ఆనం రామనారాయణ రెడ్డికి అవకాశం ఇచ్చేట్లు ఉంది..దీంతో ఇక్కడ బి సి లకు టికెట్ దక్కే అవకాశం లేదు..ఈయన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ద్వారా టికెట్ కోసం ఒత్తిడి తీసుకెళుతున్నట్లు భోగట్టా..



### డాక్టర్ శిరీష, మేయర్, తిరుపతి

డాక్టర్ శిరీష వృత్తి రీత్యా డాక్టర్...ప్రవృత్తి రాజకీయం.. ఈమె యాదవ్ ..బి సి సామాజిక వర్గం..స్వతహాగా వైష్ణవి చిన్న పిల్లల ఆసుపత్రి ఉంది...అనుకోకుండా రాష్ట్రకీయాల్లో రంగ ప్రవేశం చేశారు...సి ఎం జగన్ అంటే విపరీతమైన అభిమానం..తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ కు జరిగిన ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలుపొందారు..అయితే ఆమె సహనం, ప్రజా సమస్యల పై స్పందించే గుణం ఉండడం తో ఆమెను మేయర్ పదవి వరించింది...ఇప్పటికే డాక్టర్ శిరీష ప్రజా ఆశీషులు పొందారు..ఈ నేపథ్యం లో వచ్చే ఎన్నికల్లో వై సి పి అధినాయకత్వం తిరుపతి సీట్ ఇస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు..కానీ రెడ్ల ప్రాబల్యాన్ని భయపడి సైలెంట్ గా ఉంది పోయారు...

### వెంకట పుష్పావతి యాదవ్

బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈమె మహిళల సమస్యలను పరిష్కరించేందుకు తొలివరుసలో ఉంటుంది. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఏ సమావేశంలోనైనా ఆమె తన ప్రత్యేకతను చాటుకుంటుంది.



### సత్తు మధుసూదన్ యాదవ్

బీసీ నాయకుడిగా వ్యవహరించిన ఆయన బీసీల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న నాయకుడు. బీసీలకు ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి లబ్ధి చేకూర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని గళం విప్పిన గొప్ప నాయకుడు.





# వికసిత భారత్ ప్రధాని మోదీ లక్ష్యం

**కెవిబి పురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్ర మైన కె.వి.బి పురంలో మంగళ వారం భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్ అధ్యక్షతన బిజెపి కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత దేశాన్ని కాపాడుకోవాలన్న బిజెపి పార్టీని అభివృద్ధి పరచాలన్న భారతదేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే కావాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నరేంద్ర మోడీ నాయకత్వంలోని దేశం అన్ని రంగాల్లో ముందుకు నడుస్తుందని ప్రపంచ దేశాలు కూడా హర్షిస్తున్నాయని, సంవత్సరాలుగా జరగని,ఎన్నో కార్యక్రమాలను బిజెపి ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పరిచిందని, అటువంటి బిజెపి ప్రభుత్వాన్ని మనమందరం కోరుకోవాలని, మరల భారతదేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన నొక్కి వక్కాణించారు.అనంతరం ఆయన వీధుల్లో ఉన్న జనాలతో కలిసి బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ఉన్న క్యాలెండర్లను ప్రతి ఒక్కరికి పంపిణీ చేస్తూ బిజెపిని ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా బిజేపీ మండల అధ్యక్షులు మునిశేఖర్ యాదవ్, జిల్లా పార్లమెంటరీ నాయకులు వెంకటయ్య,వాసుదేవరావు, చంద్రబాబు,మండల స్థాయి,జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి, బిజెపి పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు ఆటోలు ఢీ.. ఒకరికి గాయాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రయాణికులను తరలిస్తున్న రెండు ఆటోలు ఢీకొని ఆరుగురికి గాయాలైన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది చౌడేపల్లి పలమనేరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న ఆటో పలమనేరు వైపు వెళుతున్న మరొక ఆటో చారాలకు సమీపంలోని రెడ్డెమ్మ ఆలయం వద్ద ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో గడ్డం వారి పల్లి పంచాయతీ బత్తలాపురంకు చెందిన వెంకటరమణ(50) మరో ఐదుగురికి గాయాలయ్యాయి తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఇక్కడ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పుంగనూరు ఏరియా ఆసుపత్రికి సిఫారసు చేశారు.

# జయహో బిసి సభకు తెలుగు తమ్ముళ్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం ఇందిరా మైదానంలో తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన బీసీ నేతలతో కలిసి జయహో బిసి భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్, క్లస్టర్ -3 ఇన్చార్జి పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో



జయహో బీసీ సభకు తెలుగు తమ్ముళ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. దీనికి నిదర్శనం జయహో బీసీ సభ అని, జగన్ సర్దుకొని వెళ్లేందుకు సిద్ధం గా ఉండాలన్నారు. ఇందులో టీడీపీకి చెందిన ముని రామయ్య, కంకణాలు రజనీకాంత్ నాయుడు, బాలసుబ్రమణ్యం రెడ్డి, నాగ ప్రతాప్, గెంజి సుధాకర్ రెడ్డి, దేవ, ఎస్కేడి నగర్ విజయ్, శంకర పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా పోరుయాత్ర



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చౌడేపల్లి పట్టణం నందు ప్రజా పోరుయాత్ర జరిగింది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను పలువురు ప్రజలకు వివరించారు రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను కొనియాడారు పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ మదన్ మోహన్ బాబు జిల్లా కన్వీనర్ నానబాల కుమార్ జిల్లా ఉపాధ్యక్షురాలు కడప మల్లికా రాణి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజా పోరు ద్వారా ఎండగడతాం

## - మాజీ బీజే పీ జిల్లా అధ్యక్షులు కొల్లా చిట్టి బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల అభివృద్ధికి భిన్నంగా కార్యాచరణ చేస్తున్న వైసిపి పాలన పై ప్రజా పోరు కార్యక్రమం ద్వారా ప్రశ్నించడం జరుగుతుందని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు కొల్లా చిట్టిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక గిరింపేట నందు బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ సంకల్పంతో గత తొమ్మిదిన్నరేళ్లుగా పేద మధ్య తరగతి ప్రజానీకం కొరకు విశేష కృషి చేస్తూ వారికి అండగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ రైతు సమ్మాన్ నిధి, మాతృ వందన యోజన, చిన్నపిల్లలకు పోషణ్ అభియాన్, చేతివృత్తుల పని వారికి విశ్వకర్మ యోజన యువతకు అగ్నివీర్ కౌశల్ యోజన ద్వారా ఉద్యోగాల కల్పన, ఉపాధి హామీ పథకము, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతుందని, కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అభివృద్ధికి దూరమైందని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు ,యువతకు ఉద్యోగాల కల్పన లేదు, ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేయలేదు, మద్యపానం నిషేధం అమలు చేయకుండా అనేక మందిని అనారోగ్యం పాలు చేస్తున్నారు, మూడుసార్లు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారని, తొమ్మిది సార్లు వివిధ పేర్లతో కరెంటు



రాష్ట్ర ప్రభుత్వం యొక్క దురాగతాలను తెలియజేస్తున్న మాజీ జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు

చార్జీలు పెంచారని. ఉచిత విద్యుత్ హామీ గాలిలో కలిసిపోయింది. డీజిల్ పెట్రోల్ పై అదనంగా రాష్ట్ర పన్ను విధించారు. చెత్తకు పన్ను ,నీటి పన్ను, ఆస్తి పన్ను విధించి పేద ప్రజల నడ్డి విరిచారు. ఇసుక మాఫియా , మైనింగ్ మాఫియా , మద్యం మాఫియా, భూ కబ్జాలు , దళితులపై దాడులు ఇలాంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను పాటిస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెంటనే ఇంటికి సాగనంపాలి. 2024 లో జరగబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ఈ ప్రజా పోరు వేదికగా ప్రజలందరినీ కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపోరు కన్వీనర్ సి . బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ మోహన్ నాయుడు, కో కన్వీనర్ కరుణాకర్ సిద్దు, సంతపేట, సెంట్రల్ మండల అధ్యక్షులు రామభద్ర, షణ్ముగం చిత్తూరు రూరల్ అధ్యక్షులు శివకుమార్, ఇతర బిజెపి నాయకులు వేణుగోపాల్ , కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ నాయకులపై అక్రమ కేసులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులు



నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు

పెట్టిస్తోందని జేఏసీ, ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు కెవి రాఘవులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులపై అక్రమ కేసులను నిరసిస్తూ మంగళవారం స్థానిక ఏపీ ఎన్జీవో హెూం ఎదుట జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి వివిధ రూపాల్లో జేఏసీ నేతృత్వంలో ఆర్థిక బకాయిలు చెల్లింపు ఇతర సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. చలో విజయవాడను జేఏసీ నాయకత్వం తాత్కాలిక వాయిదా వేసిందని తెలిపారు. జేఏసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రఘు, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చారు.. స్థలాలు ఎక్కడా?

## - అధికారుల అండతోనే వైసిపి భూకబ్జాలు

## - సిపిఎం సిపిఐ నేతల వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిరు పేదలు గుడు కోసం చేస్తున్న పోరాటంపై అధికారులు మానవతా దృక్పదంతో వ్యవహరించాలని, కానీ దానికి భిన్నంగా పోలీసులను అడ్డం పెట్టుకొని పేదల గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు పేదల భూ పోరాటానికి ఇది ఆరంభమని, జగనన్న కాలనీ ఇళ్లకు పట్టాలిచ్చారు...భూములు ఎక్కడో చెప్పాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రేణిగుంట మండలం కరకంబాడీ పంచాయతీలోని సర్వే నెంబర్ 153/1 ఎర్రగుట్టపై గత నెల రోజులుగా జగనన్న పట్టాలు పొందరన్నారు. కానీ స్థలాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలు గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తుంటే దాదాపు 600 మంది పోలీసులతో యంత్రాలను, ఫైర్ ఇంజన్లతో పేదల గుడిసెల వద్దకు చేరుకుని ఒక్కసారిగా గుడిసెలను కూల్చివేయడం దారుణమన్నారు. మంగళంలోనూ జగనన్న ఇళ్ళ పట్టాలు పొందిన వారికి అదే ప్రాంతంలోని చెన్నాయిగుంట సర్వే నెంబర్ 195/2లో స్థలాలను చూపాలని పోరాటం చేస్తే పోలీసులతో బలవంతపు ఆరెస్ట్ చేయిస్తున్నారు. కనిపించిన భూమిని కబ్జా చేస్తున్న వైసీపీ నేతలను పట్టించుకోకుండా గూడు లేని పేదలు గుడిసిలేలను తొలగించారని, కబ్జాలు చేసిన వైసిపి వారిపై ఇదే జూలం చూపించరెందుకని అధికారుల వైఖరిని ఎండగట్టారు. తిరుపతిలో కార్పొరేటర్లు, చంద్రగిరిలో, శ్రీకాళహస్తిలో వైసిపి నాయకులు వేల ఎకరాలు కబ్జాచేసి అమ్మి కోట్లు సొమ్ము గడిస్తున్నారని, దోచుకున్న



ఆయా కబ్జా భూముల్లో ఇది ప్రభుత్వ స్థలాలు అని బోర్డులు నాటే దైర్యం అధికారులకు ఉందా అని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అదికారులకు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ పేదల పక్షపాతిగా మెలగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. వైసిపి అధికారంలో రాకముందు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో ప్రభుత్వ భూములంతా... నేడు ఉన్న ప్రభుత్వ భూములు ఎంతో జిల్లా కలెక్టర్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేణిగుంట పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద దర్జాగా కబ్జాచేసి బహిరంగంగా పాట్లు వేసి విక్రయిస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ పరిధిలోని కూపుచంద్రపేటలో 200 ఎకరాలకు పైగా భూఆక్రమణలు జరిగాయన్నారు. సాక్ష్యాత్తు తిరుపతి మేయర్ బందువుల స్థలాన్ని కబ్జా చేసిన పట్టించుకోనే నాధుడేలేదన్నారు. నేడు అధికార పార్టీ నాయకులు చేస్తున్న భూకబ్జాలకు అధికారులు అండగా ఉండి వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి సుబ్రమణ్యం, సభ్యులు వేణుగోపాల్, బుజ్జి, మాధవకృష్ణ, చిన్నం పెంచులయ్య, అమ్ములు, కుమారి పాల్గొన్నారు.

# బహిరంగ సభ జయప్రదం చేయండి

## - మాజీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** విభజన హామీలు, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ మార్చి 1వ తేదీ తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు. మంగళవారం స్థానిక చిత్తూరు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వెంకన్న పాదాల చెంత తిరుపతిలో సమావేశం నిర్వహించి ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. వైకాపా, కాంగ్రెస్ ఇరు పార్టీలు ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని తెలిపారు. తిరుపతిలో నిర్వహించే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఐ జాతీయ నాయకులు నారాయ



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ణలను ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరుపతిలో నిర్వహించే సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, రాణి యాదవ్ లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

## - 50 వేల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ మలిక గర్గ్

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ ఐ-669,ఎం.రమేష్ నాయక్ 30-09-2023 వ తేదిన అనారోగ్యం కారణంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. సదరు దివంగత ఏఎస్ఐ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనిస్తూ జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండి విడో ఫండ్: 50వేల రూపాయలను జిల్లా ఎస్పీ మంజూరు చేశారు. సంబంధిత రూ.50,000ల చెక్కును ఎస్.పి మలిక గర్గ్ దివంగత ఏఎస్ఐ-669, ఎం.రమేష్ నాయక్ సతీమణి ఎం.చంద్రకళకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేసారు. మృతి చెందిన ఏఎస్ఐ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాల ద్వారా ఒక ఉద్యోగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఏఎస్ఐ కుటుంబ సభ్యులకు తెలిపారు.



# ప్రతి ఇంటి బాధ్యత మోస్తా: పులివర్తి నాని

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** ఒక్క అవకాశం ఇస్తే ప్రతి ఇంటి బాధ్యత మోస్తానని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 'బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీ, చైతన్యపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతానని పులివర్తి నాని అన్నారు. తిరుచానూరు పంచాయితీలో గతవారం నుంచి పర్యటిస్తున్నానని ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందన్నారు. పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని అన్నారు. వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెపుతున్న ఎమ్మెల్యే... గెలిచిన తర్వాత ఒక్కసారైనా తిరుచానూరు పంచాయితీలో పర్యటించారా... అని ప్రశ్నించారు. మరో పక్క నిత్యావసర ధరలు పెరుగుదల, విద్యుత్ చార్జీల మోత, పెట్రోల్, డీజిల్ ధరల మంట ఇలా అన్ని విధాలా ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపిస్తుందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. కర్షక, కార్మిక సోదరులకు పనికి తగిన వేతనాలు లేవు.. ఇదేనా మీ పాలనా అని నిలదీశారు. ఎప్పుడెప్పుడు ఎన్నికల వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఖచ్చితంగా తగిన గుణపాఠం చెపుతామన్నారని పులివర్తి నాని అన్నారు. అలాగే కుప్పంలో రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను ప్రస్తావిస్తూ కుప్పంలో జగన్ అంకెల గారడీ.. కుప్పంకు 672 కి.మీ. నుండి కృష్ణా జలాలు తానే తెచ్చినట్టు చెప్పుకుంటున్న సీఎం జగన్ అబద్దాల పరాకాష్టకు చేరాయని



అభ్యర్థి పులివర్తి నాని విమర్శించారు. హంద్రీ-నీవా సృష్టికర్త నందమూరి తారక రామారావు గారనేది బహిరంగ సత్యం. రాయలసీమ సాగు ప్రాజెక్టుల నిర్మాణానికి చంద్రబాబు 5 ఏళ్ల పాలనలో రూ.12, 500 కోట్లు ఖర్చు చేయగా జగన్ పాలనలో ఇప్పటికి ఖర్చు చేసింది రూ.2వేల కోట్లు మాత్రమే. కుప్పం బ్రాంచి కాలువ నిర్మాణానికి చంద్రబాబు రూ.400 కోట్లు ఖర్చు చేసి 87 శాతం పనులు పూర్తి చేయగా, జగన్ రూ.30కోట్లు ఖర్చు చేసి కేవలం 10 శాతమే పూర్తి చేశారు. పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి బినామీగా చేసిన ఆ పనులు నాసిరకమైనందున కుప్ప కెనాల్ తెగిపోయింది. ఎన్నికల ప్రచారం కోసమే ఈ రోజు ప్రారంభోత్సవ నాటకమాడారు. అబద్దాలలో, అంకెల గారడీతో, షో కార్యక్రమాలతో కుప్పం ప్రజల్ని మోసం చేయడం జగన్ తరం కాదని పులివర్తి నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ చైతన్య పురం టిడిపి నాయకులు సుబ్బయ్య, జయ కుమార్, రంజిత్ కుమార్, బాలకృష్ణ, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీయూ పాలకమండలి సమావేశంలో కీలకనిర్ణయాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ పాలకమండలి సమావేశం ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఉపకులపతి చాంబర్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆనేక అంశాలపై చర్చ జరిగింది. అమరావతి నుండి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్ర రెడ్డి, ఉన్నత విద్యాశాఖ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శులు ఆన్లైన్లో పాల్గొనగా, మిగిలిన పాలకమండలి సభ్యులు వి సి కార్యాలయం నుండి పాల్గొన్నారు. పలు కీలక అంశాలకు పాలకమండలి ఆమోదం తెలిపినట్లు యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న 53 మంది బోధన సిబ్బందికి సి.ఏ.యస్ .కు సంబంధించిన పదోన్నతిపై చర్చ జరిగింది. పాలకమండలి ఆమోదం తెలిపింది. దీనితో వారు ఆచార్యులుగా, సహ ఆచార్యులుగా పదోన్నతి పొందినట్లయింది. విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది వయోపరిమితిని 60ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 10ని పాలకమండలి ర్యాటిఫికేషన్ చేసింది. పలు ఇంజనీరింగ్ పనులు, భవన నిర్మాణాలకు పాలకమండలి ఆమోదం తెలిపింది. కొన్ని నూతన కోర్సులకు సంబంధించి చర్చ జరిగింది. అవసరమైన వాటిని అమలు చేసేందుకు పాలకమండలి అనుమతించింది. ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు వివిధ శాఖల్లో గోల్డ్ మెడల్ ఇవ్వడానికి దాతలు ముందుకు రావడంతో విశ్వవిద్యాలయం పక్షాన పలు గోల్డ్ మెడల్ ఇచ్చేందుకు ఇ సి ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయ ఆర్థిక విషయాలను చర్చించేందుకు, పలు నిర్ణయాలు తీసుకునేందు ఒక ఆర్థిక సలహా మండలిని ఐదు మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య సుగుణమ్మ, ఆచార్య పద్మనాభం,ఆచార్య సుమకిరణ్,డా. మంజుల, డా. మొహిద్దిన్ బాషా,డా. సంధ్యారాణి డా.సురేంద్రనాథ్ రెడ్డి, నారాయణ బాబు, జ్యోతి పాల్గొన్నారు.



# కారు బోల్తా పడి ముగ్గురికి తీవ్రగాయాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. పోలీసుల వివరాలు మేరకు రాయల పేట, మర్లపల్లి కు చెందిన మధు, జగదీష్ మధు ముగ్గురు వ్యక్తులు రాయలపేట నుంచి కారులో వస్తు చారాల సమీపం వద్ద కొందరు వ్యక్తులను స్వల్పంగా గాయపరిచారు. వారి నుంచి తప్పించు కోవడానికి అతివేగంతో చౌడేపల్లి నుంచి పుంగ నూరు వైపుకు వెళ్లి పోలీస్ స్టేషన్ బలుపు వద్ద చెట్టును ఢీకొన్నారు. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారి 108 వాహనం సహాయంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణకి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రిక ఎండోమెంట్ మంత్రి కొట్టు సత్యనారాయణకి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసుల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి,వేద పండితులు, పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులు(నంద), సునీల్, తేజ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో గుండె మార్పిడి విజయవంతం

- శ్రీకాకుళం నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వైజాగ్‌కు
- అక్కడి నుండి ప్రత్యేక విమానంలో తిరుపతికి గుండె తరలింపు
- డాక్టర్లను అభినందించిన టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యులు 12వ గుండె మార్పిడి శస్త్ర చికిత్సను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ గుండెమార్పిడి శస్త్రచికిత్సను పూర్తిచేసిన ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలోని వైద్యబృందాన్ని టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి అభి నందించారు. శ్రీకాకుళం జిల్లా రాజోలుకు చెందిన కె.ధర్మారావు(28) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అక్కడి జెమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ యువకుడికి బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు గు ర్తించారు. ఆ యువకుడి అవయవాలను దానం చేసేం దుకు తల్లిదండ్రులు అంగీకరించడంతో ఇతర ఆసుపత్రులకు సమాచారం అందించారు. కాగా వైజాగ్‌కు చెందిన 42 ఏళ్ల వ్యక్తి డైలేటెట్ కార్డియోమయోపతి వ్యాధితో గుండె పోటుకు గురయ్యే స్థితిలో తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చికిత్స పొందుతున్నాడు. అవయవదానం సమాచారం అందుకున్న శ్రీ పద్మావతి హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి గుండె మార్పిడికి ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 26న సాయంత్రం 6 గంటలకు వైద్యబృందం గుండెను సేకరించి ప్రత్యేక ఏర్పాట్లతో శ్రీకాకుళం రాజోలు నుండి గ్రీన్ ఛానల్ ద్వారా రోడ్డు మార్గంలో వైజాగ్‌కు తీసుకొచ్చారు. వైజాగ్ నుండి రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానంలో బయల్దేరి రాత్రి 10.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో రాత్రి 10.05 గంటలకు బయల్దేరి రాత్రి 10.25 గంటలకు శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రికి చేరుకున్నారు. శస్త్రచికిత్సను ప్రారంభించి మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు గుండె మార్పిడిని విజయవంతంగా పూర్తి చేశారు.

# ఎస్వీయూలో ఎన్నికలకు సర్వం సిద్ధం

- 9 మంది డైరెక్టర్లకు 18 మంది అభ్యర్థులు పోటీ
- నేడు ఎన్నికలు ఎన్నికలు సాయంత్రం ఫలితాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలకు ఎస్వీయు వేదికగా సర్వం సిద్ధమయ్యాయి. బుధవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 వరకు పరీక్షల మూల్యకన కేంద్రంలో (స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సమీపంలో) రెండు పోలింగ్ బూత్ లలో పోలింగ్ జరుగనున్నాయి. ఇందులో 9 మంది డైరెక్టర్ల కు పోస్టులకు గాను 18 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. ఈ ఎన్నికలలో మొత్తం 581 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. ఒక ఓటరు గరిష్టంగా 9 మంది డైరెక్టర్ల కు ఓటు వేయవచ్చును. పోలింగ్ ముగిసిన తరువాత వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఎన్నికలు అనంతరం ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల ఫలితాలు ప్రకటిస్తారు. ఇందులో గెలిచిన 9 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలోనే ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారిని ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరగడానికి అభ్యర్థులు, సభ్యులు సహకరించాలని ఎన్నికల అధికారి యనమల లోకనాధం తెలిపారు. టెక్నికల్ స్టాఫ్ సిబ్బంది ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.

# 2024లో టిడిపి జనసేన పొత్తుతో నారా చంద్రబాబే ఏపీ సీఎం

- ఎన్టీఆర్ హయాంలోని బీసీలకు న్యాయం
- అదే తరహాలో చంద్రబాబు బీసీలకు న్యాయం చేశారు.. మాజీ ఎమ్మెల్యే సుగున్నమ్మ

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** 2024లో టిడిపి జనసేన పొత్తుతో నారా చంద్రబాబే ఏపీ సీఎం కాబోతున్నారని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి ఇందిరా మైదానంలో మంగళవారం తిరుపతి జిల్లా లోని ఏడు నియోజకవర్గాల టిడిపి బీసీ నాయకులతో జయహో బిసి సభ జరిగింది. ఈ సభ ను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ 2024లో నారా చంద్రబాబునాయుడు సీఎం కాబోతున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఏపీ సీఎం అయిన తర్వాత రాష్ట్రంలోని బీసీలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఓ విజన్ ఉన్న నాయకుడని చెప్పారు. 2024 ఎన్నికల్లో బీసీలకు ఎమ్మెల్యే అభ్యర్థులలో చంద్రబాబు సముచిత న్యాయం చేశారని తెలియజేశారు. జగన్ పాలన 85% ఫెయిల్ అయిందని నారా చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ చంద్రబాబు హయాంలో బీసీలు రాజకీయంగా ఎదిగారని ఎమ్మెల్యేలు ఎంపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు అయిన ఘనత వారికే దక్కుతుందన్నారు. జగన్ బీసీలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే కుల వృత్తులకు చేతి వృత్తిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం బీసీ నేతలు సదాశివం దశరదాచారి జగన్నాథం డా. మస్తాన్ యాదవ్ వెంకటేశ్వర్లు కొర్లగుంట మధు చిట్టిబాబు కృష్ణ యాదవ్ మునస్వామి యాదవ్ టిడిపి రాష్ట్ర నాయకురాలు వెంకట పుష్పావతి రైల్వే కాలనీ సుందరయ్య నగర్ శంకర యాదవ్ దంపూరి భాస్కర్ యాదవ్ మధుసూదన్ యాదవ్ నాగేశ్వర సురేంద్ర మహేష్ ఆనంద్ యాదవ్ కరాటే చంద్ర డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఊక విజయ్ కుమార్ తిరుమల కొండ రాజు యాదవ్ పలువురు టిడిపి బీసీ నేతలు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. నారా చంద్రబాబు నాయుడు సీఎం అయితే తప్ప బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగదన్నారు. ఆ దిశగా బీసీలు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు వంటావార్పు మాని మొదట ఓటు చంద్రబాబుకు వేసి అటుపట వంట చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగన్ పాలనలో బీసీలపై అనేక అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. జగన్ హయాంలో బీసీలకు 56 కార్పొరేషన్లు పెట్టి ఒక కార్పొరేషన్ కూడా నిధులు ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. టీటీడీలో నారా చంద్రబాబు నాయుడు హయాంలో బీసీలకు న్యాయం జరిగిందని జగన్ హయాంలో రెడ్లకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. జగన్ బీసీలను అణగదొక్కుతున్నారని బాధపడ్డారు. బీసీలకు సబ్సిడీ రుణాలను రద్దు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. బీసీలు అంటేనే మధ్య తరగతి కుటుంబ సభ్యులని ఆ విషయాన్ని జగన్ గుర్తించలేదన్నారు. బీసీ వ్యవస్థని జగన్ నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా టిడిపి జనసేన పొత్తులో నారా చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఆ దిశగా ప్రతి బీసీ నేత ముందుకు వెళ్లాలని అన్నారు. అంతకు ముందు అనురాధ బృందంచే కచేరీ నిర్వహించారు. టిడిపికి చెందిన కళాకారుడు శంభోల హరినాథ్ అమ్మని పదాలకు వందనలు అని గీతాన్ని ఆలపించారు. తెలుగు దేశం పార్టీ బీసీ సంఘం నేత జగన్నాథం కుమార్తె తేజశ్రీ అదివో అల్ల అదివో గీతానికి నృత్యం ప్రదర్శించన అందరిలో ఉత్తేజాన్ని నింపింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళుర్పించారు. చివరగా కళాకారుల కళా నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ జయహో బిసి సభను సభ అధ్యక్షులుగా నర్సింహ యాదవ్, పార్లమెంటులోని ఏడు నియోజకవర్గ పరిధిలోనీ బీసీ జయహో సభకు టిడిపి రాష్ట్ర నేతలు సూర సుధాకర్ రెడ్డి బుల్లెట్ రమణ రెడ్డి పులిగోరు మురళి కృష్ణారెడ్డి రైల్వే కాలనీ సుందరయ్య నగర్ కు చెందిన బిసి నేత టిడిపి యువ నేత శంకర్ యాదవ్ యువత తిరుపతి జిల్లా ఏడు నియోజకవర్గాల నుంచి టిడిపి బిసి నేతలు వారి కుటుంబ సభ్యులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీజేపీతోనే సంక్షేమ పథకాలు అమలు

## జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీది కాదనే దమ్ము వైసీపీకి ఉందా? బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు కన్వీనర్ ఎస్.ముని సుబ్రహ్మణ్యం సవాల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశంతో పాటు రాష్ట్రంలో కేంద్రంలోని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేసిందని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బిజెపి పథకాలను తమవని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు కన్వీనర్ ఎస్. ముని సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోరు బాటలో కార్యక్రమంలో భాగంగా తిరుపతి పార్లమెంటు జిల్లా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం బాలాయి పల్లి మండలంలో మంగళవారం ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాపోరు జిల్లా కన్వీనర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం హాజరై మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేకున్నా పేద, బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, అలాగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేదోడుగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. ప్రజలకు స్వచ్ఛభారత్ మిషన్ కింద పరిశుభ్రమైన వాతావరణం, అమృత్ పథకం కింద స్వచ్ఛమైన త్రాగునీరు, అందరికీ విద్యా, వైద్యం అందించడానికి ప్రధాని నిరంతరం కృషి



చేస్తున్నారని తెలియజేశారు. స్వచ్ఛభారత్‌కు ప్రత్యేక నిధులను కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పని చేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మానసికంగా కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతి నెల జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నా , ప్రశ్నిస్తున్న కార్మికులను, ఉద్యోగులను అరెస్టులు చేసి, కేసులు పెట్టి వేధిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి దేశంలో మరెక్కడా లేనివిధంగా 26 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే అవి కూడా తామే ఇస్తున్నామని చెప్పుకోవడం వైసిపి ప్రభుత్వానికి చెల్లిందని ఎద్దేవా చేశారు. నిరుపేదలకు ఐదు సంవత్సరాల వరకు ఇంటిలోని ప్రతి ఒక్కరికి ఐదు కేజీలు ఉచిత రేషన్ బియ్యం, అంత్యోదయ పథకం కింద 30 కేజీల బియ్యం, అమృత్ పథకం కింద రూ.200లకే కొళాయి కనెక్షన్లు అందజేస్తున్నది కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆయన వివరించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలిస్తే వారి వెంట ఉండి, వారి సంక్షేమం - అభివృద్ధికి బిజెపి బాటలు వేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వెంకటగిరి అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పేదలపైనే ప్రతాపమా వెంటనే ఇంటి స్థలాలు చూపించాలి - సీపీఎం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పెద్దలనొదిలేసి పేదలపైనే ప్రతాపం చూపడమేంటని సిపిఎం నాయకులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరకంబాడిలో పోలీసులు అర్ధరాత్రి పేదల ఇల్లు కూల్చడంపై మంగళవారం సిపిఎం నాయకులు అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరకంబాడిలోని 600 కుటుంబాలకు మూడేళ్ల కిందట ఇంటి పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు స్థలాన్ని చూపించలేదనీ, పేదలు ఎక్కడ నివసించాలని ప్రశ్నించారు. దీంతో పేదలు కరకంబాడి ఓ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసాలు ఉంటుంటే, వాటికి చట్టబద్ధత కల్పించాల్సింది పోయి కర్కషంగా కూలదోయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పిన ఎమ్మెల్యే, పోలీసులకు గుడెసెలు కూల్చేయాలని ఆదేశించడం దుర్మార్గమని వాపోయారు. మరి రాజీవ్ నగర్ లో వేలాది ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయనీ, వాటినెందుకు కూల్చేయలేదని ప్రశ్నించారు. పెద్దలకో నీతి! పేదలకో నీతా? అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వెంటనే పేదలకు స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నా యకులు పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, ఉస్మాన్ బాషా, రాజా, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఎంఆర్పీఎస్, ఎంపిఎస్ నాయకుల

## సమీక్ష సమావేశం విజయవంతం - ఎమ్మార్పీఎస్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేడు తిరుపతి కి విచ్చేసి, ఎస్సీ వర్గీకరణపై తిరుపతి జిల్లాలోని ఎంఆర్పీఎస్, ఎంపిఎస్, అనుబంధ సంఘాల నాయకులతో చర్చ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా మాదిగ సోదరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ, ఎస్సీ వర్గీకరణ గురించి, అలాగే రాబోయే కాలంలో పార్టీ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇర్ల రాజా మాదిగ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మాదిగ సోదరులు పాల్గొని, సభ విజయవంతం అయ్యేలా కృషి చేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇర్ల రాజా మాదిగ, శ్రీకాళహస్తి యువసేన ఇంచార్జ్ ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి యువసేన పట్టణ అధ్యక్షులు వెంకట ముని మాదిగ, శ్రీకాళహస్తి సీనియర్ ఎంఆర్పిఎస్, సీనియర్ నాయకులు విష్ణు మాదిగ, శివ మాదిగ బాలరాజు మాదిగ, ఉదయ్ మాదిగ, ధర మధు, శ్రీను, శశి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### సత్యవేడు, గూడూరు, జిడి నెల్లూరు, సూళ్లూరుపేట నియోజకవర్గం నందు అవకాశం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో పోటీ చేయా లన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటే శ్వర్లు తెలిపారు .ఎన్నికల గుర్తు గ్యాస్ సిలిండర్.ఇప్పటికీ 61 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను,పదిమంది ఎంపీ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని తెలిపారు.మిగతా 40 నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థుల కొరకు,అలాగే ఐదు పార్లమెంట్లు అభ్యర్థుల కొరకు, ముఖ్యంగా తిరుపతి జిల్లాలో నాలుగు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు ఉన్నవి. సత్యవేడు,సూళ్లూరుపేట,గంగాధర నెల్లూరు, గూడూరు నియోజకవర్గాలు.ఈ నాలుగు నియోజకవర్గాలఅభ్యర్థు కొరకు అన్వేషిస్తున్నామన్నారు.అభిరుచి కలవారు స్వేచ్ఛా రాజకీయాలపై ఆసక్తి ఉన్నవారు పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్నవారు ఈ ఫోన్ నెంబర్ 8985982427(శీలంవెంకటేశ్వర్లు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ)ను సంప్రదించగలరని తెలిపారు.

## ఉత్తమ విద్యార్థిలకు అవార్డులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** శ్రీపద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినులు 13 మంది ఉత్తమ విద్యార్థుల అవార్డులను స్వీకరించారు. నవ సమాజ ఫెడరేషన్ 13వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులలో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులు అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమనికి అతిధులుగా కళాశాల ప్రిన్సిప ల్ డాక్టర్ టి.నారాయణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అవార్డులు స్వీకరించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందిస్తూ చదువు, తెలివితేటలు విద్యార్థినులకు ఉత్తమ మార్గంలో నడిపిస్తాయన్నారు. అత్యధిక మార్కులు సా ధించిన ఈ విద్యార్థినులు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. విద్యతో పాటు విజ్ఞానం, వినయం అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. ఉత్తమ విద్యార్థినులుగా అవార్డు స్వీకరించిన వారిని చరిత్ర విభాగాధిపతి హేమలత, డా. భద్ర మణి, హాస్టల్ వార్డెన్ డా.విద్యుల్లత, డా.ఉమారాణి, డా.కృష్ణవేణి, డా. అరు ణ, డా. విజయ కుమారి అభినందనలు తెలియజేశారు. ఇటువంటి అవార్డులను విద్యార్థినులు మరిన్ని సాధించాలని అధ్యా పకులు ఆకాంక్షించారు. విద్యార్థినుల బృందం వీరికి శుభాకా ంక్షలు తెలియజేశారు.



## తడి, పొడి చెత్త వేరు చేయడంపై శిక్షణ అవగాహన కల్పిస్తా

### కమిషనర్ డా. జె అరుణ



అవగాహన కల్పిస్తున్న నగర కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** వ్యర్థాలను తడి, పొడిగా వేరుచేయడంపై పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇవ్వడంతో పాటు అవగాహన కల్పిస్తామని, వ్యర్థాల నిర్వహణలో ఈ ప్రక్రియ ఎంతో కీలకమని నగర కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో కమిషనర్ మాట్లాడారు. వ్యర్థాల సెగ్రిగేషన్ పై అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పారిశుధ్య కార్మికులు వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని, ఇందుకోసం పారిశుద్ధ్య కార్మికులకు దశలవారీగా శిక్షణ ఇస్తామని, దృశ్యరూపం ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అవగాహన పెంచుకోవడం ద్వారా వ్యర్థాలను సేకరించే స్థలంలోనే తడి, పొడిగా సేకరించి నగరంలో వ్యర్థాల నిర్వహణలో పకడ్బందీగా చేపట్టాలన్నారు. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను, చేయకపోతే కలిగే నష్టాలను వివరించారు. తడి, పొడి వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేసి అందించేలా గృహస్థులకు, వ్యర్థాల ఉత్పత్తిదా రులకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం కమిషనర్ వాహనాల షెడ్డులోని క్లాప్ ఆటోలను పరిశీలించారు. క్లాప్ ఆటోల నిర్వహణను పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్లాప్ ఆటోల ద్వారా క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, డీఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ఏఈలు పాల్గొన్నారు.

## నేడు కాణిపాకం లో సంకట హర గణపతి వ్రతం

### సాయంత్రం భంగారు రథోత్సవం... ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు



**ఐరాల,. (మేజర్ న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 30వ తేది బుధవారం అత్యంత వైభవంగా ఉదయం. 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించే సంక టహర గణపతి వ్రతం లో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కోవాలని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు విజ్ఞప్తి చేశారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,వంటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ఈ పూజలు నిర్వహించు కోవాలని వారు తెలిపారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్ కు ఒకరు అనుమతిస్తామని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిథి కావున పర్వదినాన్ని పురష్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం ,ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతము ను పురాణంలో మహర్షులు తెలియజేసియున్నారు. అటువంటి ఈవ్రతమును వినాయక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు,మోక్షాదులకు మోక్షము,వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగ%శీ% వంటి రెట్టింపు ఫలితములు కల్గును .కాబట్టి యావన్మాది భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామివారి సన్నిధిలో నిర్వహించే సంకట హర చతుర్ధి పర్వదిన్నాన్ని పురష్కరించుకొని సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి ,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు కోరారు.

## జయహెూ బీసీ సభకు పెద్ద ఎత్తున బీసీ సోదరులు హాజరు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం జిఓ బిసి కార్యక్రమం మంగళవారం సాయంత్రం 4 గంటలకు తిరుపతిలోని ఇందిరా మైదానం నందు భారీ ఎత్తున బీసీ సోదరులతో జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సింగ్ యాదవ్ తిరుపతి పార్టీ ఇంచార్జ్ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి యాదవ్ సాధికార కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 200 మందితో ర్యాలీగా లీలా మాల్ సెంటర్ దేవేంద్ర థియేటర్ సెంటరు మున్సిపల్ ఆఫీస్ నుంచి భారీ ఎత్తున ఇందిరా మైదానం వరకు ర్యాలీ జరిగింది ఈ ర్యాలీ కార్యక్రమంలో యాదవ్ సాధికార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ సత్తు మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో అనేకమంది బీసీల పైన దాడులు అక్రమ కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు బీసీలు అంటే బ్యాక్ బోన్ అని చెప్పి ముద్దులు పెట్టి వారి ఓట్లు దండుకొని బీసీలకు రావలసిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తెలుసునని తెలిపారు గత ప్రభుత్వంలో బీసీలకి విదేశీ విద్యా కార్యక్రమం మరియు ఆదరణ పథకం ద్వారా చేతివృత్తుల వారికి పనిముట్లు కల్పించడం జరిగిందని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు బీసీలకు రావాల్సిన టీవీ రద్దు చేయడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా రాజకీయంగా ఆర్థికంగా బీసీలు నును ప్రోత్సహించకుండా తమ సామాజిక వర్గానికి ఈ ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో పెద్దపీఠ వీసారని బీసీలకు అన్యాయం చేశారని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్రంలోని బీసీ సోదరులందరూ మేల్కొని రాబోయే సావిత్రి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ ర్యాలీ కార్యక్రమంలో లోకనాథ్ యాదవ్ జగన్నాథం సుజాత రవీంద్ర మైసమ్మ నాగరాజు సూరిబాబు లోకేష్ నాయుడు బాలరాజులు తేజ రావెల్లి సుబ్బరాయుడు సురేంద్ర మరియు అంజి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు



## మార్చి 1వ తేదీ నుండి టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు మార్చి 1వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తిరుపతిలోని పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో ప్రారంభమవుతాయి. ఈ పోటీలు మార్చి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్‌లు, పోటీ షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేయడం జరుగుతుంది. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు నిర్వహిస్తారు. టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో శ్రీమతి స్నేహలత క్రీడల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## మార్చ్ 3న జాతీయ పల్స్ పోలియో

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగామార్చ్ 3న పల్స్ పోలియో కార్యక్రమం చేపడుతున్నట్లు తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, కార్పొరేషన్ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి తెలిపారు. పల్స్ పోలియో ఏర్పాట్లపై కచ్చపి ఆడిటోరియంలో మంగళవారం ఆరోగ్య కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కమిషనర్ అదితి సింగ్ పర్యవేక్షణలో పల్స్ పోలియో కార్యక్రమనికి సంబంధించి 23 రూట్లలలో 207 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు మూడవ తేది ఏర్పాటు చేస్తున్న బూతులలో పల్స్ పోలియో వేయబడునని, అదేవిధంగా 4,5 తేదిల్లో ఇంటింటికి వెల్లి పరిశీలించి ఇంకా ఎవరైనా 5 సంవత్సరాలలోపు పిల్లలు పోలియో చుక్కలు వేసుకోకుండా వుంటె వారికి కూడా వేయడం జరుగుతుందన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకొని తమ ఇంట్లో వున్న ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ శ్రీనివాస రెడ్డి, డి.పి.ఎం.ఓ శ్రీనివాసులు, యు.పి.హెచ్.సి మెడికల్ ఆఫిసర్లు మోహన్, ఆరోగ్య కార్యదర్శులు, అశా వర్కులు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ పై దాడి చేసిన వైసీపి శ్రేణులను అరెస్ట్ చేయాలి

**ఏపీయూ డబ్ల్యూజే నాయకులు డిమాండ్**



అడిషనల్ ఎస్పీ ఆరిపుల్లకు వినతి పత్రం అందిస్తున్న ఏపీయూ డబ్ల్యూజే నాయకులు

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుప్పం పర్యటనలో భాగంగా కార్యక్రమమని విది నిర్వహణలో భాగంగా కవర్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దౌర్జ న్యానికి పాల్పడ్డ వైసిపి శ్రేణును లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని మంగళ వారం చిత్తూరు ప్రెస్ క్లబ్, ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో ఏఎస్పీ ఆరిపుల్ల, డీఎస్పీ రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందించడం జరిగిందని చిత్తూరు ప్రెస్ క్లబ్ సెక్రటరీ అశోక్ కుమార్ తెలిపారు. ఇందుకు స్పందిస్తూ వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## నేడు..ఎస్పిడబ్ల్యూయులో 37వ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** మన దైనందిన జీవితంలో సైన్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. ఈ ప్రపంచాన్ని తయారు చేసేది మరియు నడుపుతున్నది సైన్స్ మాత్రమే అని అందరికీ తెలుసు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ కాంతి మరియు తరంగదైర్ఘ్యం యొక్క ప్రభావాన్ని కనుగొన్నందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సైన్స్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాల గురించి ప్రజలకు తెలియజేయడంలో భాగంగా,శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్ర విభాగంలో 37వ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం (28 వ తేదీన) జరుపుకోనున్నారు.

## శ్రీవారి సన్నిధిలో ఏపీ జాతీయ మీడియా,అంతర్రాష్ట్ర వ్యవహారాల సలహాదారు



**తిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర జాతీయ మీడియా, అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్ నేటి మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## 28న పల్స్ పోలియో సమావేశం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బుధవారం 11 గంటలకు పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించనున్నట్లు వైద్యాధికారిని డాక్టర్ సురేఖ మంగళవారం తెలిపారు. మండలంలోని ఎంపీడీవో, విద్యుత్, విద్య, ఉమెన్స్ అండ్ చైల్డ్ శాఖ అధికారులు వర్క్ షాప్‌కు హాజరు కావాలని ఆమె కోరారు.

# టీడీపీతోనే కార్మిక సమస్యలు పరిష్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్మికుల సమస్యలు పరిష్కారానికి టీయన్‌టియుసి అధ్వర్యంలో టెక్కలి నుండి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సును నిర్వహించామని, ఈ యాత్రలో వివిధ కార్మిక సంఘాలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందించి మంగళవారం టీడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుని టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామ రాజు అధ్వర్యంలో రాష్ట్రకమిటీసభ్యులు నివేదికను అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం టిడిపి తోనే సాధ్యమవుతుందని, టిఎన్‌టియుసి చేపట్టిన బస్సు యాత్ర అభినందనీయమని అచ్చెన్నాయుడు తెలిపారు. మీరు ఇచ్చిన నివేదికను పూర్తిగా పరిశీలించి టీడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టిలో తీసుకెళ్లి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, ఫణీశ్వరరావు, మల్లిఖార్జునరావు, ప్రధాన కార్యదర్శులు కోగంటి లెనిన్ బాబు, రెంటపల్లి శ్యామ్, అంబూరు సింధూజ, నాయకులు లింగంపల్లి మోహనరావు, పాతగుంట గిరి, పాల కేశవ పాల్గొన్నారు.

# భాస్కరపేటలో వికసిత్ భారత్ మోదీ సంకల్ప యాత్ర

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలుతో శ్రీకాళహస్తి పట్టణం భాస్కరపేట సచివాలయం నందు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు నరేంద్ర మోదీ గ్యారంటీ వెహికల్" అనే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభను మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి పి. మధుసూధన్ అధ్యక్షత లబ్ధిదారులతో సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, యువత సాధికారత పొందితే ఈ యొక్క మునిసిపాలిటీ శక్తివంతమైన ప్రాంతంగా ఎదుగుతుంది. ఆ విధంగా అన్ని ప్రాంతాలు వృద్ధి చెందితే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రపంచంలో అతిపెద్ద దేశంగా నెంబరు వన్ భారత్ గా



నిర్మితమవుతుంది. ఆ సంకల్పమే నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ తెలిపారు. కేంద్ర నరేంద్రమోదీ ప్రజా సంక్షేమ పథకాల్లో అర్హులైన లబ్ధిదారులెవరూ స్కీము నుంచి బయటకు రాకుండా చూడడమే వికసిత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ప్రధాన మంత్రి ఒక మిషన్ మోడ్ లో లబ్ధిదారులను కవర్ చేయడంలో హేతుబద్ధతపై దృష్టిని నరేంద్రమోదీ పెట్టారని లబ్ధిదారులకు కోలా ఆనంద్ వివరించారు. గత ప్రభుత్వాలు పేదలను, మహిళలను, యువతను, రైతులను, ప్రజల ఆరోగ్యమును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అందుకే దేశ నలుమూలల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలను ఉన్నత స్థాయికి చేర్చి, అభివృద్ధి చెందిన ఆరోగ్యవంతమైన భారత్ దేశాన్ని 2047సంవత్సరానికి ప్రపంచ అగ్రగామి దేశంగా తయారు చేయడమే నరేంద్రమోదీ దృఢసంకల్పమని కోలా ఆనంద్ తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, కన్నా వెంకటేశ్వర్లు, లింగాబత్తిన గోపాల్, సీనియర్ నాయకులు సొట్ట సుకుమార్, జీవి అమర్నాధ్, ఇమ్మిడీశెట్టి మోహన్, పగడాల ప్రతాప్, పుణ్యం ఢిల్లీ కుమార్, కోనేటి అయ్యప్ప, గాండ్ల శివ కుమార్, సజ్జా హరీష్, వెంకట్రాయులు, పుచ్చకాయల రమేష్ యాదవ్, పవన్, సింగమాల కుమార్, రవి రాయల్, నవీన్, చెంచురెడ్డి, నాని, కోలా మురళి, మున్సిపల్ అధికారులు పి. మధుసూధన్, ఎన్. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ కరుణ కుమార్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో గిరిజన సమస్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి డాక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రజలకు ఆధార్, రేషన్ కార్డు కార్డులు మంజూరు చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గుడిపాల మండలంలోని గట్రాలమిట్ట ఎస్టి కాలనీ నందు తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ రాజశేఖర్ రెడ్డిలతో కలసి న్యాయ విజ్ఞాన సదస్సు- గిరిజన హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ గిరిజన ప్రజలకు ఇంకా ఆధార్, రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పొందడానికి అవకాశం కల్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇంకా పూరి గుడిసెలో వున్నవారికి అందరికి గృహాలు మంజూరు చేయాలని యంపీడి ఓ ను ఆదేశించారు. అర్హులైన వారికి పింఛన్లు, ఉపాధి జాబ్ కార్డులు మంజూరు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గిరిజన పిల్లలను బడికి పంపించాలని, బాల్య వివాహాలు చేయరాదని వారికి సూచించారు. ఈ కాలనీలోని వికలాంగ వ్యక్తి కి పెన్షన్ మంజూరు చేయాలని జడ్జికి విన్నవించారు. ఇక్కడ ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే న్యాయ సేవ సాధికార సంస్థ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి మూర్తి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏఒ మాధవి, ఎంఈఓ గణపతి, ఎస్సై రామ్మోహన్, సర్పంచ్లు గుణవతి, జయ కొడి రెవిన్ ఇన్స్పెక్టర్ రమా సాయి లతో పాటు అటవీ, వైద్య ఆరోగ్య, పశు వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికా రులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కరుణాకరన్